ఆంధ్ర ధ్వని వర్ణనము

13322

Sri

TELUGU RAGHUVAMSA

(Canto I.)

ఆంధ్ర రఘువంశము

(ప్రథమసర్గము)

BY

V. Vasudevasastri B. A.,

Ag. 3rd. Lecturer, Govt. College,

Rajahmundri.

—:o:—

PRESENT PRICE ANNAS 3

1895

PRINTED AT VANI PRESS.

BEZVADA.

శ్రీరస్తు.

రఘువంశము.

ప్రథమ సర్గము.

శ్రీనిమదిఁగోరిచెప్పెదఁజేర్చివినుఁడి!
శబ్దమర్థంబుఁబాయనిచందమునఁబ
రస్పరైక్యప్రవృత్తిమైఁగ్రాలుజగము
తల్లిదండ్రులుశబ్దార్థములనిల్లఁ

2. పార్వతీపరమేశ్వరుల్ ప్రాపొసంగి
మనుపవారికిభక్తినమస్కరింతు.
సూర్యవంశమదెక్కడ? సూక్ష్మవిషయ
మైననామతియెక్కడ? హస్తిమశక

3. తారతమ్యంబుచూపట్టు ; దానికేమి
తెప్పతోనబ్ధిదాఁటయత్నించువాఁడ.
మందబుద్ధినిదనచేతికందరాని
మ్రానిపండ్లకుఁజేసాఁచుగూనివాని

4. తీరునంగవియశముఁబ్రార్థింపఁబోవు
నన్నుఁగనుఁగొనియెల్లరునవ్వకుండ్రె!
వట్టిభయమేలనేఁదెచ్చిపెట్టికొందు!
భవ్యవాల్మీకిముఖ్యవిద్వద్విరచిత

5. పూర్వమునబట్టి చొచ్చెద, మాటలేల
రంధ్రములుగల మణుల దారంబు మాడ్కి.
అట్టి! యాజన్మశుద్ధులైనట్టివారు;
పట్టినది తుదముట్టించునట్టివారు;

6. మించియావార్ధిధరణిఁ బాలించువారు;
వేల్పుపురిదాఁకఁ దేరునడ్పించువారు;
విధివిధానముచొప్పున వేల్చువారు;
యాచకులను యథేష్టఁగా పోషువారు;

7. నేరముకొలఁదిదండనల్ నెఱపువారు;
కార్యములపట్ల జాగరూకతగలారు;
ధనము త్యాగంబుకొఱకుఁ గూర్చినఘనులు;
కల్లలేమైన పదూరునోఁ జెల్లయింతుఁ

8. బాలుమితభాషలౌమతశాలివరులు;
కీర్తికై సర్వదిగ్విజిగీషనొంది
ముఖ్యమైన పితౄణవిముక్తికొఱకుఁ
గానుగార్హస్థ్యమికొన్నకర్మవిదులు;

9. శైశవంబున విద్యాప్రవేశమంది
యౌవనంబున భోగవిహారమొంది
యుత్తమదినబుషిర్వ్యవృత్తిఁబూని
తుదకుఁ బరమాత్మయోగాన వదిలిమేను

10. సలిపిచతురాశ్రమవిధానసరణిస్థ
వైభవంబులఁ దూఁగినవారుతొల్లి
రఘుమహావంశభూషణరాజమణులు.

వారిసుమహాస్వాయువిస్తారమెల్లఁ

11. దద్ధుఁస్ఫూర్తివిస్ఫూర్త్తఙమునుండె
శక్తికొలఁదినిర్ణింపఁజపలబుద్ధి
వాడమెఁద్రిప్పఁగరాక; కావుననువ్రాయఁ
దొడఁగితినిబ్రజ్ఞనాచోటఁదోఁచెమయ్య

12. మలినపథమూర్తిబంగారుకలితిఁడీడ్చు
కరణినోసదసద్వివేకమతులార!
వినఁగఁదగుదురుమీరిదివీనుఁబెచ్చి.
వేదములకెల్లఁబ్రణవంబువిధముగాను

13. రాజచంద్రులలోనాద్యుఁడైజగాన
మాననీయమనీషాభిమానియగుచు
మనువుగాంచెవైవస్వతమనువునాఁగ.
సంతతశ్లాఘ్యమునుశుద్ధిమంతమైన

14. యామహారాజునన్వయమునఁబుట్టె
శుద్ధిమత్తముఁడనిసుప్రసిద్ధిగాంచి
సత్యచారిత్రుఁడుదిలీపచక్రవర్తి.
వానివక్షుస్సువెడఁదమైకానవచ్చె;

15. మూఁపులాతనివాఁబోతుమూఁపురములు;
పొడవులోసాలవృక్షంబుపడవువాఁడు;
క్షత్రియునికినిదగ్గట్టికాయయష్టి
క్షాత్రధర్మావతారమైగ్రాలునతఁడు.

16. ఆతఁడుతేజోబలంబులనందరాక
జగతిసరిలేకనెమ్మెనిసౌష్ఠవముల

మేరుపర్వతరీతిభూమీతలంబు
"నాక్రమించెనుసర్వత్రయంగసాఁచి."

17. వానియాకారమెంతొ విజ్ఞానమంత;
విజ్ఞతయదెంతొ శాస్త్రప్రవేశమంత;
యోగమాభ్యాసతుల్యశౌర్యప్రతీతి.
కార్యములయత్నఫలసిద్ధిఘనతరంబు.

18. జలధిమకరాదివృతమయ్యుసకలరత్న
గర్భమైనకతంబునధర్ష్యమెప్పుడు
గాకయభిగమ్యమైనట్లు గానతండు
గణ్యతేజఃప్రభావదాక్షిణ్యముఖ్య

19. దివ్యగుణములుగల్గియధృష్యుఁడగుటె
కాకయభిగమ్యుఁడునునగునేకరీతి.
నేరుపరితోలునరదంబునేమిగతుల
బాటఁదప్పనిలాగునఁబ్రజలుమనువు

20. కాలమందున్నయాచారకాండమందు
వీసమయిననుదొలఁగక వెలుఁగుచుండ్రి.
వృష్టిక్రమ్మఱదయచేయవేగుణముల
రవిజలాకర్షణముసేయు రాజసమున

21. నాదిలీపమహారాజునాత్మదేశ
జనులపైఁబన్నుగట్టెఁ, దత్సౌఖ్యమరసి.
అతనిపయిసాధనముచతురంగబలమె;
కానిమూలబలంబులుకాంచరెండు——

22. శాస్త్రములసడ్డులేనిప్రశస్తధిషణ,

ధనువునందప్రమేయువిద్యాచతురిమ;
ధనువులోనసతంపు పెట్టినది పేరు.
గుప్తమంత్రయోపేంగితగూఢకలన

23. ములసొబగుమీఱునృపుకార్యములవిపూర్వ
పుణ్యమునుబోలెఫలముచేఁబొందబడెను.
వెలుపు లేకయ్యెనెప్పనికొఱఁతలుడిపి
చీకుచింతలులేకయ్యెఁజేసెధర్మ

24. మర్థమార్జించికాంక్షలేకయ్యెపాప
సుఖమనుభవించెనాసక్తిఁబాపకున్న.
మనసువశీయునుజెలియంగమానమూన
నేర్చియునుమాఱుసేయంగనోర్చియుండ

25. దానమిఁగన్గితన్నతిదాల్పకుండఁ
దద్గుణంబులుతమవిరుద్ధగుణములను
కలిసియన్యోన్యసహచరబలముకతన
సానఁబట్టినవన్నియందగానవచ్చె.

26. ఇంద్రియమ్ములయమ్ములమొగురునొంచి
వేదవేదాంతవిద్యలవెరవులరసి
సర్వదాధర్మమునబుద్ధిచక్కనిలిపి
రాజిలుదిలీపసన్మహారాజునకును

27. వృద్ధుగాకుండినన్ వయోవిషయమందుఁ
బెత్తసంబబ్బెసుగుణసంపత్తిలోన.
బాగులోగులునేరిపిభయముదీర్చి
పెట్టుపోతలకునడుముగట్టినట్టి

28. యతఁడె ప్రజలకు హితము గాఁ జేతరుఁడాయెఁ;
గన్నవారు కేవలము గన్నవారె.
దండనవిధించి పేరకై దండ్యులకును
సంతుకై పెండ్లియాడిన యాసరసవరుని

29. యర్థకామంబులెపుడు ధర్మార్థమగును.
పన్నగదిలీపనృపమణి పన్నగాంచి
యజ్ఞములగుండ స్వర్లోకమాదరించె:
మఘవుఁడును వృష్టిరూపాన మహిభరించె:

30. వెలసెనిట్లి స్వరకును శ్రీవినిమయంబు.
అతనిరాజ్యంబునందు దొంగతనమనఁగ
విని గ్రహించిరె కాకెప్డు కనియెఱుఁగరు;
చనునె సామంతులను వానిసాటి తేఁగ:

31. రోగిచేదౌషధము మ్రింగులాగు శిష్ట
జనుల ద్వేష్యులనైనను గనికరించి
పురుగుముట్టిన వ్రేలైనఁదరగు కరణి
దుష్టుఁ బ్రియుఁడైన విడుటాతనితోడిపాడి.

32. వానిగుణములు పరసౌఖ్యవాసితములు,
భూతపంచకమరివోయఁబోలు బ్రహ్మ.
కట్టిపెట్టని చెల్లెలికట్టకోట
కడలిగమిదానిఁజుట్టిన కందకంబు

33. గానతఁడనన న్యశాసనమైనయుర్వి
నిత్యకీర్తిని వాలించె సత్యరతిని.
మగధవంశజ దాక్షిణ్య మహిమవతియు

నౌసుదక్షిణనతఁడు పెండ్లాడినాఁడు.

34. దక్షిణాధ్వరతుల్యులాదంపతులును.
తకిరినంతఃపురస్త్రీలు పెకురున్న
నాసుదక్షిణయుర్వరాజ్యరమఁగలుగ
నాతఁడుకళత్రవంతుఁడైనట్టు లెంచెఁ

35. దగినపెండ్లముదొరకెనుదనకటంచు
నాత్మసంతోషమందియయ్యవనిభర్త.
పడయఁగానామెయందును గొడుకునొకనిఁ
గోరుచుండంగఁగడచెను గొన్నినాళ్ళు.

36. తానుసంతతికై యనుష్ఠానములను
జేయఁదలపెట్టియాతండుచేతిరాజ్య
భారమెల్లనుదనమంత్రివరులమీఁదఁ
బెట్టిభార్యాసమేతుఁడైవేళ్ళపెద్దఁ

37. దద్దయుత్సహించిశుద్ధునైతమకులగురు
లౌవసిష్ఠులయాశ్రమమరసిచనియె.
కొడుకువాఁడిరిదీవింగగురులకడకు
మధురగంభీరనాదంబుమహినిగప్ప

38. దంపతులఁగొనిచనినల్లస్యందనంబు
విద్యుదైరావతములపై వెలయునడుచు
ప్రావృడంబుదమనఁగఁజూపఱకుఁదోఁచె.
వెలిచియాశ్రమబాధకువీరుమితవు

39. రస్సరులయిమెమేగినంబ్రతిభకతన
సేనతోవచ్చినట్టులేకానఁబడిరి.

మార్గమధ్యంబునందు రాజ్ఞమహిషులకును
గలిగెమిక్కిలిగాను సౌఖ్యప్రపత్తి.

40. సర్జనిర్యాసపరిమళాస్పదతనువులు
పుష్పసురభులాకంపితభూరుహములు
మందమారుతములు వారికింపుఁగొలిపె.
నేమిగర్జోన్ముఖంబులై నెమళులులియ

41. ద్వివిధషడ్జస్వరముపురివిచ్చివించు
నాఁడుమగజింకలరదంబునకైదరియ
వానికన్నులందమువానివన్నెనెన్ని
రాణివాసముతోఁగూడిరాజుగడచె.

42. బెగ్గురుపులుగులాకాశవీథియందుఁ
దెగనిమాలగఁబోఁగనుమొగమువెత్తి
రాజ్ఞిరాజున స్తంభతోరణమునకును
వింతపడుచును వెళ్ళిరివిపినవీథి.

43. గాలియనుకూలమై వెన్కకడనెవీవ
గుఱ్ఱములముందువెనుకలగొరిజలెగుచు
పాంసువులుముంగురులపయిఁ బడకయుండఁ
గార్యసిద్ధియౌననుకొంచుఁగడచిరపుడు.

44. తమ్మికొలఁకులచల్లనితెమ్మెరలును
బూలతావులునిట్టూర్పుమేలమాడ
నాశ్మదత్తాగ్రహారయుజ్వాగ్రగణ్య
శోభనాశీస్సులందుచుఁజోద్యపడుచు,

45. రేయిగాచినవెన్నెనేహాయిగాను

గొంచువచ్చినముసలిగొల్లవాండ్రఁ
గానఁగాన్పించునట్టివృక్షములపేళ్ళ
నారయుచునన్నిటినిబేరుపేరువరుసఁ,

46. గాంతమామేనితొడవులుగాంతిగ్రమ్మ
మంచుపిరిసినమీఁదట మించుగులుకు
చిత్రసౌముందుననఁదగిచిత్రభంగి
వారువోవంగఁబోడఁగన్నవారికట్టి

47. సొబగుజగదద్భుతంబయిచూడనయ్యె.
బుధసముద్రైనయీరాజువోవునట్టి
త్రోవవింతలువెలఁదికిఁదోడరిచెప్పుచు
నెంతదూరముగడచెనోయెఱుఁగఁడయ్యె.

48. చీమపూరంగనెడమీనిచిట్టడవులఁ
గాకిమూరంగఁజంకెపుకారడవులు
దాఁటియారాచసింగమునాఁటిమాపు
నొచ్చివటిరథ్యంబులనొగలనూడ్చె

49. వేడ్కమైఁజేరినాఁడుదేవేరితోడఁ
గులగురుండౌవసిష్ఠునిలలితవాటి
కన్యదుర్లభమైనసద్యశసుకతన.
లాఁతివనములనుండిఫలంబులునుస

50. మిధలుదర్భలు గొనివచ్చుమేటిఋషుల
నెదురుకొనియెడుఁద్రేతాగ్నులెవరెఱుఁగక.
అమలినంబైనతద్వసిష్ఠాశ్రమమునఁ
జేఱనిప్పారిధాన్యంబుతినఁగమఱగి

51. పర్ణశాలల ముఖమంటపము వదలక
మూఁగుఁ బెంపుడుజింకలు మునులుసతులు
ప్రేమతోఁ గాఁపిపించెడు బిడ్డలవలె.
నెమ్మిమైఁదోఁట చెట్లకు నీరుచల్లు

52. మునులకన్నెలు పాదులఁ బులుఁగులట్టె
క్రోలవిశ్వాసపడుటకై కుఱుచచెట్లు
విడిచిపెట్టెద రమ్మౌనివిడదిలోన.
ఎండవాలిన నివ్వరియెల్లఁ జేర్చి

53. కుప్పవైచిన ముంగిళ్ళఁ గూరుచుండి
నెమరువెట్టెడు మృగములు నిత్యమచట.
ఆహుతులవాసనలు గ్రమ్మ నాకసంబు
నందు గాలికిఁ గదలుచునందమిచ్చు

54. పొగలు మూఁడగ్నులవియటనగపడి యెదు
డాయఁగలవారిఁ బుణ్యులఁ జేయఁగలిగి.
ఇట్టిఋష్యాశ్రమము చేర నేగి రాజు
తేరివారువముల సేవదీర్చి విశ్ర

55. మింపసూతునికిం జెప్పి మెలఁకువొప్ప
దింపి దేవేరిఁ దాఁగూడ దిగ్గి రథము
కొంతచన; నిర్జితేంద్రియుల్ గుంపుగూడి
సభ్యులగునట్టి మునులు సౌజన్యధన్య

56. నయవిశారద చాక్షుషజ్ఞానకలిత
రక్షకునిఁ బూజసేసి రాప్రభువరేణ్యు.
అపుడు సాయంతనపు విధులయిన పిదప

వహ్నిమూర్తిఁ బూజించు స్వాహాకరణిఁ

57. దానరుంధతి పూజావిధానములను
జేయఁగైకొనుచున్న వసిష్ఠమునుఁ
గాంచి సంతోషపడుచు భూకాంతుఁ డింతి
తోడ సాష్టాంగ మెఱఁగి సత్పుత్త్రుఁ గోరి

58. పడసె నాశీస్సు మర్యాదఁ బ్రాక్తనర్షి
దంపతులవల్ల ధర్మంబు చారి యదియె.
దివ్యఋషిచంద్రనిర్మితాతిథ్యములను
చేరి మీఁది యాయాసంబు దీఱఁగాను

59. మునియు రాజ్యాశ్రమమునియై నెసఁగినట్టి
కుతలపతిఁగూర్చి రాజ్యంబు కుశల మడిగె.
వైరిపురములు దహియించి వాఙ్నిపుణతఁ
జదువ వడసి కుబేరునిసాటి గాంచి

60. తగు దిలీపమహారాజ ధర్మవేది
యా మునీంద్రున కెదుట నిట్లనియె నొదిఁగి.
సప్తరాజ్యాంగములమీ ప్రసాదమహిమ
కలిమి నా రాష్ట్రము ననుగుశలము గలదు.

61. దైవమానుషకృతవిపద్వారమెల్లఁ
గరుణతో మాఱుసేయంగఁ గలుఁగ మీరు
మాకు నింకేమి కొదవ? సేమంబు కెఱవె?
నయనములకు నగోచరులయిన యరుల

62. మాటలోఁ బరిమార్చు మీమంత్రములకు
నెదుటఁ గనఁబడ్డ వైరులనీల్గఁ జేయు

మాశిలీముఖములుతూఁగుమాటలున్నెఁ
హోతృపుంగవనీవగ్నిహోత్రమందు
63. వేల్చుచున్నహవిస్సకావృష్టిరూప
మై త్రివుఁబునవాషుపయిరులనెల్ల
నుద్ధరించుచునుండెజగద్ధితముగ.
ఘనభవద్బ్రహ్మవర్చసకారణమున
64. జనులునూఱేండ్లునిండినమనువడసి
నాదురాజ్యంబునంభయమేదియీతి
బాధపేరైనఁదెలియక ప్రబలుచుండ్రు.
బ్రహ్మమానసపుత్రసంభావ్యగుణుఁడ
65. నీదయాదృష్టినాపైనినిండిపొర్ల
నాపదలుమూలమూలలనంతరింప
సంపదలునొచ్చకుండునే తెంపుతోడఁ
అయినమీకోడలయినయీయబలయందు
66. నాకుసంతానమింకఁగానఁబడకుంటఁ
జూచిభూదేవిమిగులసంకోచపడెడు
దీనమైరత్నగర్భసద్వ్యపయయ్యు.
వంశవిచ్ఛేదమూహించివఁత్యులైన
67. పితరులెల్లఁబిండములునావెనుకవేయఁ
దమకునెవ్వరులేరనితలరిక్రుస్సి,
శ్రాద్ధములఁబిత్రృభోజ్యముఁజప్పరించి,
దిగవిడుపెకానితృప్తిగాఁదినుటలేదు.
68. మీఁదటనునాకుఁదమకుఁదిలోదకములు

విడుచువారలుండరటంచు వేషియూర్పు
లిచ్చినాయిచ్చునుదకంబు వెచ్చపడఁగఁ
బుచ్చుకోనొల్లరుపితాళ్ళు, పూనినిజము.

69. యజ్ఞములుసల్పుటనువిశుద్ధాశ్మఁబెరసి
లోపముండుటసంతతిలోన, నేను
జక్రవాళమహాగిరిచందమునను
గాంచుచుంటిఁబ్రకాశాప్రకాశగతులు.

70. తపసుదానంబుగలిమినిదప్పకుండఁ
బారలౌకికసౌఖ్యంబుపడయువచ్చుఁ
గాని, పరిశుద్ధవంశసంతానముననొ,
నైహికాముష్మికసుఖములందఁదగును.

71. అట్టిసంతానలబ్ధిలేనట్టినన్ను
నాశ్రమస్థలినీవోయుచరసినట్టి
మొకటిపైనుండుప్రేముడికెక్కువగను
బ్రోతువీదశకీవెట్లుపోకటికుంద?

72. భవ్యసృష్టికర్తా! భగవత్స్వరూప!
అంత్యవశానాపితౄణము, వ్యాధికతనఁ
గట్టివేయంగఁబడిదోమకాటుఁజిక్కి
పలవయిత్నించుహస్తికిబంధనంబు

73. వలెనునాకునొసంగుదుర్వారబాధ:
కాననిక్ష్వాకువంశప్రకాండులకును
మేలుసేయంగసిద్ధులఁజాలమీకు
శక్తిగలదుపితౄణవిముక్తుఁజేసి

74. నన్నుబ్రతికింపుమోతండ్రి, నఁనుమఁమీఱ!
అనిదిలీపమహారాజుమనవిచేయ
నాఋషియును స్తిమితమహాహ్రదముపగిది
ధ్యానతత్పరతను ఱెప్పలార్పకుండి.
75. యంతలోదివ్యదృష్టిమైనవనినాథు
సంతతిప్రతిబంధబీజం బెఱింగి
పలికెనిట్లని యెదుటిభూపాలుఁగూర్చి.
"తొల్లియింద్రుని సేవించిమళ్ళిభువికి
76. నీవువచ్చెడునప్పుడు త్రోవలోను
గల్పకచ్ఛాయక్రిందనుగామధేను
వగపడఁగనీవుప్రదక్షిణార్హ యంచు
దానినెఱిఁగిఋతుస్నాతరాణిఁదలఁచి
77. ధర్మలోపభయంబునఁద్వరపడుచును
సత్కరింపకసాఁగితిసాధుపణితి.
అప్పుడుసురనైచికియాగ్రహపడె
సంతుఁదలపోసిననుదిరస్కారబుద్ధిఁ
78. జూచిచూడకపోయెదు, చూడునీకు
నాదుసంతతిగొలిచిమన్ననలుగొనక
సంతుగలుగంగఁబోద" నిశాపమిచ్చె.
మేటమదగజమొకఁడప్డుమిన్నువాఁక
79. ఘీంకరింపంగనాక్రందుక్రిందమడఁగు
శాపశబ్దమువినరీవు సారథియును.
నీమనోభీష్టసిద్ధికినేడుసఫల

మాటకును నాటిశాపమేయడ్డపడెను.

80. పూజ్యపూజలుసలుపమిఁబుడమినరులు
శ్రేయమభివృద్ధియెప్పుడు జెందరుగద.
ఇప్పుడా తెఱగంటియావాప్పమీఱ
నప్పతియొనర్చుచిరకాలయాగమునకు

81. ఘృతహవిస్సులుగురిసెడువ్రతముమీఁద
వ్యాళపిహితకవాటపాతాళమందు
మిన్నులంటైయధిష్ఠించియున్నఁగాని,
నీవుశుద్ధాత్మగల్గిపత్నీసమేత

82. ముగనుదత్పుత్రినందినిబూజసేసి
తల్లికింబ్రతిగానురంజిల్లఁగంటి
వేనినీకోర్కెలీడేర్చు నిదినిజంబు.
అంచునాసంయమియుపదేశించుచుండఁ

83. గానెతద్ధవనముగుర్యాఁగడఁగుకామ
ధేనుసత్సుతనందినీధేనువట్టె
వచ్చెనచ్చటికినిబ్రాంతవనమునుండి.
ననలనునుపునువానియెల్లనయుఁగల్గి

84. పయినఁజెల్లనివెండ్రుకవంకసాఁగఁ
బూఁపచందురునొదలఁబూనునట్టి
సంజకెంజాయలాపేయజాడఁదెలిపె.
బానకంబెనుజానగుదానిపొదుగు.

85. లేఁగమూరానఁబొడగన్నవేగిరంబ
గోరువెచ్చనిపాలనుగురిసిపుడమి

తడుపుఁదత్స్నాతిస్నాతయాధన్యుఁడెపుడుఁ
బూతతరుఁడగునవబృథస్నాతకంబె.

86. అట్లు సేరంగనా వేల్పుటావు పెయ్య
కాలుతాఁకిరాళ్ళ తేఁగినధూళివాఁకి
చెంతఁగూర్చున్నయారాజశేఖరునకు
వివిధతీర్థనిమజ్జనవేళకంబె

87. మేనునిలువెల్లనుబవిత్రమైనదపుడు.
శాకునికసత్తముండైనసంయమియును
బుద్ధ్యదర్శనసురగవిపుత్రిఁజూచి
రాజుకోరికలీడేఱునోజఁదెలిసి

88. యిట్టులనియెనుయాజ్యుఁడానృపతితోడ.
"అదిగోసురధేనుపుత్రికళ్యాణధాత్రి
తలఁచుకొనుచుండువేళనేతానువచ్చె,
నీయదృష్టముపండెనునేఁటితోడ,

89. నీదుకార్యముసిద్ధించునేడుతేపు.
నేడుదారకొనిదీనిపెన్నాడియడవిఁ
గందమూలఫలాదులఁగడుపుపూడ్చి
విద్యలభ్యాసలభ్యమావిధముగాను

90. దీనినిరతానుసరణమైఁదేఱ్పితత్సు
దయనుబడయంగనెంతయుఁదగునునీకు.
కూరుచుండుముసీవదిగూరుచున్న,
నేర్చుమైనిలుమీయదినిలిచేనేని,

91. సంచరింపుమీతోనదిసంచరింపఁ

త్రావుమీ నీరమది నీళ్ళు త్రావునపుడు,
అనుసరణమన్నదిగాఁ గనరయు మదిని
నీవుఁ భార్యయన్వహము నేమ మొప్ప

92. దీని నర్చించి యధికభక్తిమతి మతిని
బంపుచును ఈపె కడఁ దపోవనము దాఁక
మరలఁగొని తెచ్చునది మునిమాపులందు.
ఇట్టులీవు ప్రసాదముపుట్టువఱకు

93. నందినీపరిచర్య సేయందలంచి,
వెడలుమీయిప్పుడే "తథాఽవిఘ్నమస్తు"
పుత్రవంతులలోఁ బేరుఁబొందఁగలవు;
నమ్ము నామాట, రాజ! మీనాయనవలె.

94. దేశకాలజ్ఞుఁడైనన్ను దేవుఁడంత
నాలుదానును నైకకంఠ్యంబుగాను
గురులతో "స్వామి! చిత్తము, గురునియుక్త
పద్ధతిని వ్రతమాచరింపఁగలమనిరి."

95. వినయనమ్రత్వమెంతయు వింతఁగొలుప.
సత్యవాక్యప్రమాణదోషజ్ఞుఁడుపర
మేష్ఠిమానసపుత్రుఁడు వసిష్ఠుఁడపుడు
తలఁచిన ఫలంబునకును సాధనముగన్న

96. రాజదంపతులకును నిద్రాసమర్హ
శయ్యఁ గల్పింపనూహించి తత్రశయ్యా
నీకవ్రతతత్పరత్వము నెదగణించి
దర్భశయనాదిసామగ్రి దాఁచినాఁడు.

97. చ॥ తనకును భార్యకున్నిలువఁదగ్గదియుం[illegible]
సిష్ఠమానిచూ। పినకుశశయ్యపైనొఱఁగి పెండ్లశే
మిక్కిలి సేమ మెప్పఁబ్ర। కలిసెనిదురింపఁబంచుకొ
నిష్ఠాత్రవతంసుఁడు వేఁకువందె మేల్। కనియెను వేద
పాఠములు కర్ణపుటంబులు చిల్లువుచ్చఁగాన్॥

98. ఆ॥ వె॥ తొంటికవులయూహఘోరణులిప్పటి।
వారికెల్లఁ దేఁటపఱుపఁగోరి।
దీనిఁ దెనుఁగు సేయఁదివిరెను గురుదయ,
వావిలాల వాసుదేవశాస్త్రి॥

ప్రకటన.

—:0:—

ఈక్రింది తెనుఁగుపుస్తకములు రాజమహేంద్రవరము-ఇన్నీసుపేట, నెం 20 రుగల గృహమున వావిలాల వాసుదేవశాస్త్రి వద్ద వెలకు దొరకును.

వీనిఁ జదివిన నచ్చమగు తెనుఁగునఁ దెలివి గుదురును.

		రు. అ. పై
1.	(జూలియసు) సీజరుచరిత్రము- షేక్స్పియరుకృతమగు నింగ్లీషు నాటకమునకుఁ దెలుఁగు.	0=10=6
2.	నందకరాజ్యము (విచిత్రమగు నాటకము.)	0=10=6
3.	ఆంధ్రరఘువంశము (ఆరుసర్గలుగలది)	0=12=6
4.	కౌపరుకవికృతమగు మాతృపటము.	0-1=0
5.	ముముక్షుతారకము (శ్రీగౌరీశంకర శ్లోకములు ౩౧ వానికిఁ దెలుఁగు సీసములును)	0-2=6

ఇవన్నియుఁ గొనువారికి మాతృపటములు రెండూరక యీయఁబడు. ఉత్తరరామచరిత్రమును మృచ్ఛకటికమును త్వరలోఁ దిరిగి యచ్చుపడును. ఇందువలని సొమ్ము పుణ్యకార్యమునకు వినియోగపడును గనుక నెల్లయాస్తికులును సాయపడవలెను.